క్లుప్తంగా...

నేడు చర్లపల్లిలో ఎమ్మెల్యే పాదయాత్ర

కుషాయిగూడ: మీ కోసం – మీ ఎమ్మెల్యే పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్‌లో మంగళవారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవాలయం, కుషాయిగూడ, హనుమాన్‌నగర్, భాగ్యనగర్, చాకలి బస్తీ, వీఎన్‌రెడ్డినగర్, వాసవిశివనగర్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించనున్నారు.

ప్రజల నుంచి దరఖాస్తుల సేకరణ

కాప్రా: వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమకు పెన్షన్లు ఇప్పించాలని కోరుతున్నారు. సోమవారం కార్పొరేటర్ స్వర్ణరాజ్‌ను కలిసి దరఖాస్తులు అందించారు. పాదయాత్రలో భాగంగా సాయిబాబానగర్, ఇందిరానగర్, సాయిరాంనగర్‌లో ఇటీవల ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి దృష్టికి పెన్షన్ల విషయాన్ని తీసుకెళ్లామని, పెన్షన్లు ఇప్పించాలని కోరినటు స్థానికులు తెలిపారు. ఎన్నో రోజులు పెన్షన్లు కోసం అడుగుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇదే విషయంపై స్థానిక కార్పొరేటర్‌ను కలవడంతో నేరుగా ఆయా కాలనీలకు వెళ్లిన స్వర్ణరాజ్ దరఖాస్తులు సేకరించారు. త్వరలోనే అందరికీ పెన్షన్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బంక వెంకటేష్, అలీ, కెందల్‌గౌడ్, గౌస్, భిక్షపతి, అఫ్రోజ్, ప్రదీప్, ముస్తఫా, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

చెత్తను స్వచ్ఛ ఆటోకే అందించాలి

- రోడ్లపై.. చౌరస్తాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం
- జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి



పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు

రామంతాపూర్: ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అధికారి చందనతో కలిసి సోమవారం రామంతాపూర్ డీమార్ట్ ఇందిరానగర్ వద్ద గల గార్బేజ్ పాయింట్ వద్ద పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా కొంతమంది తమ ఇంటిలోని చెత్తను జీహెచ్ఎంసీ ఆటో వారికి అందించకుండా ఎక్కడ పడితే అక్కడ వేసేందుకు వచ్చిన వారిని వివరాలు అడిగి ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా డీసీ అరుణకుమారి మాట్లాడుతూ తమ ఇంట్లోని చెత్తను స్వచ్ఛ ఆటోలో వేయాలని సూచించారు. వ్యాపారస్తులు కానీ ఇంటి యజమానులు కానీ ఎవరైనా చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తే భారీ జరిమానాలు విధించడమే కాకుండా వారి వ్యాపార లైసెన్సులు రద్దు చేస్తామని ఆమె హెచ్చరించారు.

అల్వాల్ అంబేడ్కర్‌నగర్ బస్టాప్ వద్ద అన్నదానం



అల్వాల్: ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గౌరిశెట్టి మునీందర్ అన్నారు. సోమవారం అల్వాల్ అంబేడ్కర్‌నగర్ బస్టాప్ వద్ద దాతల సహకారంతో ఐవీఎఫ్ అల్వాల్ మండల ప్రధాన కార్యదర్శి పాలకుర్తి నరేష్‌కుమార్, ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదానం కార్యక్రమానికి వీబీజీ ఫౌండేషన్ అధ్యక్షుడు రాజుతో కలిసి ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సభ్యులు నార్ల దీపక్, వెంకటేశ్వర్లు, రాము, అల్వాల్ మండల ఐవీఎస్ అధ్యక్షుడు బచ్చు చంద్రశేఖర్, సూర్యనగర్ వైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్‌గుప్తా, సత్యనారాయణ, అశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోండి

కీసర: కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మాధవీలత అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 18–59 ఏళ్లలోపు వయస్సు ఉన్న రైతులు రైతు బీమా పథకానికి అర్హులన్నారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌బుక్, రైతు ఆధార్ కార్డు కాపీ, నామినీ ఆధార్ కార్డు కాపీ తీసుకొని కీసర మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతు స్వయంగా వచ్చి బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

అంగరంగ వైభవంగా బోనాల జాతర

మహంకాళి అమ్మవారు







పచ్చికుండను తీసుకొస్తున్న మల్కాజిగిరి ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ నిర్వాహకులు, భవిష్యవాణి వినిపిస్తున్న ఏర్పుల కార్తీక్



బోనాలతో మహిళలు





జైభవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి పూజలు, సూర్య ఫ్రెండ్స్ ఫలహారం బండి వద్ద ఎమ్మెల్యే రఘునందన్‌రావు



ఇందిరానెహ్రూనగర్‌లో..



మచ్చబొల్లారంలోని ఏడుగుళ్ల వద్ద రంగంలో భవిష్యవాణి వినిపిస్తూ..



బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న పద్మమ్మ, ఇందిరమ్మ



ఓల్డ్ రామంతాపూర్‌లో ఫలహారం బండి ఊరేగింపు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా సాగింది. సోమవారం రంగం(భవిష్యవాణి), బలిగంప, అమ్మవారిని సాగనంపే కార్యక్రమంతో బోనాల జాతర ముగిసింది. సూర్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకుడు చిన్నాయాదవ్, జైభవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వాహకుడు మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్‌ల ఫలహారం బండ్ల ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వర్షాలు.. అపార నష్టం – ఏర్పుల కార్తీక్

మహంకాళీ అమ్మవారి దేవాలయం వద్ద యాప్రాల్‌కు చెందిన ఏర్పుల కార్తీక్ పచ్చికుండపై నిల్చొని రంగం(భవిష్యవాణి) వినిపించారు. భారీ వర్షాలు, అపార నష్టం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

రెండో రోజు ఆకట్టుకున్న బోనాలు

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం, మచ్చబొల్లారం, అల్వాల్ తదితర ప్రాంతాల్లో రెండవ రోజు సోమవారం బోనాల జాతర వైభవంగా జరిగింది. మచ్చబొల్లారంలోని ఏడుగుళ్ల వద్ద అమ్మవారి ఆలయం వద్ద రంగం భవిష్యవాణి వినిపించారు.

గౌతంనగర్‌లో..

డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రెండవ రోజు బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందిరానెహ్రూనగర్, సంతోష్‌నగర్, సాయినగర్, మిర్జాల్‌గూడ తదితర ప్రాంతాల్లో ఫలహారాల బండి ఊరేగింపు నిర్వహించారు.

నాచారంలో

మల్లాపూర్: నాచారంలో చిలకలగూడ పద్మమ్మ, కన్నె ఇందిరమ్మ ఆధ్వర్యంలో బోనాలను సోమవారం భవానీనగర్‌లోని అమ్మవారికి సమర్పించారు. రేణుక, వెంకటమ్మ, శ్రీధర్, గాయత్రి, బహ్మం, సంగీత, విజయ ఉప్పలమ్మ, వెంకటేష్, రాజ్‌కుమార్, మహేష్, నరేష్, సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా తొట్టెల ఊరేగింపు

రామంతాపూర్: ఓల్డ్ రామంతాపూర్ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బోనాల తొట్టెల ఫలహారం బండి ఊరేగింపులో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ కమిటీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేడ్కర్ సంఘం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11కేవీ అంబేడ్కర్‌నగర్, 11కేవీ పెద్ద చర్లపల్లి ఫీడర్ల పరిధిలో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెద్ద చర్లపల్లి, చిన్న చర్లపల్లి, పుకట్‌నగర్, ఆఫీసర్స్ కాలనీ, వెంకట్‌రెడ్డి నగర్, మధుసూదన్‌నగర్, సిల్వర్‌ఓక్ విల్లాస్, నేతాజీనగర్, లక్ష్మీనగర్, వీఆర్ కాలనీ, చర్చి కాలనీ, అంబేడ్కర్‌నగర్, ఇందిరాగృహకల్ప కాలనీ, విద్యామారుతీనగర్ కాలనీల్లో కరెంటు ఉండదని ఏఈ రవీందర్ తెలిపారు.

మరమ్మతుల కారణంగా..

కాప్రా: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11కేవీ శాలివాహన ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎల్లారెడ్డిగూడ, కృష్ణనగర్, శాలివాహన ఎన్‌క్లేవ్, కాప్రా తహసీల్దార్ కార్యాలయం, అశోక్ కాలనీలో విద్యుత్ ఉండదని, అదేవిధంగా గ్రీన్ పార్కు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గ్రీన్ పార్కు, ప్రశాంత్‌నగర్, ఆశా ఆస్పత్రి ఏరియా, శంకు కాలనీ, రాందాస్‌నగర్‌లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

రామంతాపూర్ ప్రాంతంలో..

రామంతాపూర్: విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణ నగర్, చర్చికాలనీ, విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దూరదర్శన్ హోమియో హాస్పిటల్, గణేష్‌నగర్, గోకుల్‌నగర్, చర్చి కాలనీ, ఇందిరానగర్, నెహ్రూనగర్, భరత్‌నగర్, శాంతినగర్, రాజేంద్రనగర్, టీవీ కాలనీ, గాంధీనగర్, జనప్రియ అపార్టుమెంట్, శ్రీరమణపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాములు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన లక్ష్మి(55) పెరాలసిస్‌తో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధులు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కల్వల అంజి, నాగారం శేఖర్, నర్సింగ్‌రావు, మోహన్ ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

సమస్యలను త్వరగా పరిష్కరించాలి





ఉప్పల్ కురుమానగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నల్లపోచమ్మ దేవాలయంలో అన్నదానంలో ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- 12వ రోజుకు ఎమ్మెల్యే పాదయాత్ర

ఉప్పల్: ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్ర సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. ఉప్పల్ హిల్స్, కురుమానగర్, లక్ష్మీనరసింహ కాలనీ, బంగారు మైసమ్మ దేవాలయం తదితర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మ్యాన్ హోల్స్ సమస్య, డ్రైనేజీ, తాగునీరు, వేలాడుతున్న విద్యుత్ వైర్లు, రోడ్ల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

హబ్సిగూడ: రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆధ్వర్యంలో అమావాస్య పురస్కరించుకొని సోమవారం హబ్సిగూడ నల్ల పోచమ్మ దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐవీఎఫ్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు శంభు పాండయ్యగుప్తా, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రమేష్ గుప్తా, కోశాధికారి శ్రావణ్‌కుమార్‌గుప్తా, సహాయ కోశాధికారి ఊరే నగేష్‌గుప్తా, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ శ్రీనివాసులుగుప్తా, భిక్షపతిగుప్తా, ప్రకాష్ గుప్తా, మంజునాథగుప్తా, జంగయ్యగుప్తా, వెంకటేశ్వర్లు, సంతోష్, రాజు, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, రఘుపతి రెడ్డి, రాజు, శ్రీధర్, నాగిరెడ్డి, లోకేష్ పాల్గొన్నారు.

ఉప్పల్ కాళభైరవ స్వామి ఆలయంలో పూజలు

ఉప్పల్: ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి కాళ భైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత భక్తిశ్రద్ధలు పెంపొందించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ ఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల మహేందర్, బొట్టు వెంకట్, అన్య బాలకృష్ణ, ఈగ సంతోష్, సుక్క కిరణ్ పాల్గొన్నారు.



ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లో కాళభైరవ స్వామికి పూజలు చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

శామీర్‌పేట: ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబాగూడ, బొమ్మరాశిపేట, పొన్నాల్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న దేవాలయాలు, కాలనీల్లో రోడ్డులేని చోట తన సొంత నిధులతో పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణ పనులు రేపటి నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ యెల్లుబాయి, మండల అధ్యక్షుడు సుదర్శన్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కళకళలాడుతున్న కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శన

ఉప్పల్: బోడుప్పల్ మెయిన్ రోడ్డు శ్రీతిరుమల పద్మావతి గార్డెన్స్‌లో కొన్ని రోజుల నుంచి నిర్వహిస్తున్న కళాసిల్క్ చేనేత హస్తకళ ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు సంజయ్‌జైన్ పేర్కొన్నారు. సీజన్‌కు తగ్గ వస్త్రధారణతో మనిషికి అందం లభిస్తుందని తెలిపారు. మేళాలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేనేత కార్మికులు తయారు చేసిన వివిధ రకాల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, అస్సాంలో తయారు చేసిన వస్త్రాలతో పాటు కలంకారి, సిల్క్, బగల్పూర్, ఎంబ్రాయిడరీ డ్రెస్ శారీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. మధ్యప్రదేశ్, చందేరి, మహేశ్వరి, రాజస్థాన్ కోట బందేజ్ బ్లాక్ పెయింట్స్, తెలంగాణ, గద్వాల్ నారాయణపేట, పోచంపల్లి చీరలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ మేళా ప్రతిరోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డులు ద్వారా కొనుగోలు చేయవచ్చన్నారు. ఈ కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శన 5 రోజులు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు.



కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డికి అంతర్జాతీయ అవార్డు

బోడుప్పల్: లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు జరిగిన వివిధ వర్క్‌షాపుల కాన్ఫరెన్స్‌లో బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డికి అంతర్జాతీయ అవార్డు అందజేశారు. బోడుప్పల్‌లో ఆయన మాట్లాడుతూ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ గైడోజ్, డాక్టర్ ఫెర్నాండేజ్, ఎస్ఐఎస్ఏ ప్రెసిడెంట్ డాక్టర్ కూల్ భూషణశర్మ చేతుల మీదుగా బెస్ట్ స్కూల్ ఇన్నోవేషన్ అండర్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అంతర్జాతీయ అవార్డు అందుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ పద్ధతి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, ప్రతి విద్యార్థిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, గ్రూప్ డిస్కషన్ డిబేట్ ప్రామాణికంగా ఈ అవార్డు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.



అవార్డు అందుకుంటున్న కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



బోడుప్పల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల డైరెక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హెచ్‌పీసీఎల్ చర్లపల్లి ఎల్‌పీజీ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడా పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. పచ్చదనం, పరిశుభ్రతతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖనం, వ్యక్తిత్వ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఉదయ కృష్ణ, పాఠశాల డైరెక్టర్ అనిల్ అయ్యంగార్, ప్రిన్సిపాల్ నీలిమా, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవైష్ణవ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



బోడుప్పల్: బోడుప్పల్ శ్రీ వైష్ణవ సేవా సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగీపురం అమర్నాథ్, ప్రధాన కార్యదర్శిగా కందాల రాఘవేందర్, ఉపాధ్యక్షుడిగా శృంగారం చక్రవర్తి, కోశాధికారులుగా మోర్గడి రాఘవాచార్యులు, పీఎల్ఎస్‌చారి, సహాయ కార్యదర్శులుగా వేదాంతం శ్రీనివాస్, రాఘవాచార్యులు, కలకోట కృష్ణమోహన్, చిలకమర్రి అరవింద్, పీఆర్‌ఓగా ఎం.ప్రవీణ్‌కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఇన్‌చార్జి వంగీపురం శశాంక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కాటూరి రఘు, కందాల వంశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఘనంగా పూజలు

ఉప్పల్: ఉప్పల్‌లోని శ్రీశివ శంకర మహామాయి ఆలయంలో అమావాస్య సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ట్రస్టీలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు బలవంతాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.